జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 8 | జనవరి | 2026 • పేజీలు : 7

## అట్టహాసంగా ప్రారంభమైన 69వ జాతీయ స్థాయి అండర్-17 బాలుర కబడ్డీ పోటీలు

- క్రీడల్లో గెలుపు-ఓటములు సహజం, క్రీడాస్ఫూర్తే ముఖ్యం : మంత్రి వాకాటి శ్రీహరి

- గెలుపులో ఆనందాన్ని, ఓటమిలో పాఠాలను జీవితానికి మార్గదర్శకంగా చేసుకోవాలి : మంత్రి సీతక్క



2 లో...




## నాడు మంత్రి తుమ్మల నాటిన విత్తనం...
# నేడు మహావృక్షమైంది

7 లో..

- వ్యవసాయకళాశాల మంత్రి తుమ్మల మానసపుత్రిక
- ఇక్కడ చదివిన విద్యార్థులు అనేక రంగాల్లో స్థిరపడ్డారు
- ఈ కళాశాల వలన వ్యవసాయ, ఉద్యానవన పంటలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా హబ్ గా మారింది
- ఆధునిక వ్యవసాయంలో ఈ కళాశాలది చెరగని ముద్ర
- ఈ కళాశాల అభివృద్ధిపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సంతకం

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అంటే ముందు చూపు ఉన్న నేతగా దీర్ఘ కాలిక పనులు చేపట్టడంలో దిట్ట అనే పేరు గడించారు. అత్యధిక గిరిజన ప్రాంతం కలిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వ్యవసాయ ఆధారిత రైతు కుటుంబాలు అత్యధికంగా జీవిస్తున్నాయి. అశ్వారావుపేట వంటి ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయకళాశాల ఏర్పాటు చేస్తే వ్యవసాయంలో ఈ ప్రాంతంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంతో అభివృద్ధిచెందుతుందని ముందు చూపుతో నేటి వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాడు వ్యవసాయ కళాశాలకు శ్రీకారం చుట్టడమే నేటి కలల సాకారానికి సాధ్యమైంది. మంత్రి తుమ్మల ఆలోచనతో అప్పటి వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న వ్యవసాయ ముఖచిత్రమే పూర్తిగా మారిపోయిందనటంలో సందేహం లేదు.

• అశ్వారావుపేట, ప్రజాజ్యోతి

## 26 మంది మావోయిస్టుల లొంగుబాటు

- లొంగిపోయిన వారిలో ఏడుగురు మహిళలు

- లొంగిపోయిన వారిపై 64 లక్షల రివార్డ్




**చర్ల, జనవరి 07, (ప్రజాజ్యోతి ):** ఛత్తీస్‌గఢ్ లోని నక్సల్ ప్రభావిత సుక్మా జిల్లాలో నిర్వహిస్తున్న 'పూనా మార్గెం' (పునర్జన్మకు పునరావాసం) ప్రచారం కింద భద్రతా దళాలు పెద్ద విజయాన్ని సాధించాయి. ఈ సందర్భగా ఏడుగురు మంది మహిళా కేడర్ లతో సహా మొత్తం 26 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇది మావోయిస్టు నెట్ వర్క్ కు పెద్ద దెబ్బగా పరిగణించబడుతుంది. లొంగిపోయిన ఈ మావోయిస్టులు పీ ఎల్ జి ఏ బెటాలియన్, సౌత్ బస్తర్, మార్ డివిజన్ మరియు ఆంధ్ర-ఒడిశా సరిహద్దు (ఏ ఓ బి ) ప్రాంతంలో చురుకుగా ఉన్నారు. వారిపై మొత్తం 64 లక్షల రివార్డును ప్రకటించారు. లొంగిపోయిన నక్సలైట్ల ర్యాంకుల వారీగా వివరాలు: సివైపిసిఎం -ఒకరు ,డివిసిఎం - ఒకరు

మిగతా 2 లో...

## గురుకుల పాఠశాల మరియు కళాశాలను సందర్శించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రాజేందర్

- విద్యార్థులకు మాదక ద్రవ్యాల నియంత్రణ, ట్రాఫిక్ భద్రతపై అవగాహన



**అన్నపురెడ్డిపల్లి, జనవరి 7, ప్రజాజ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఎం రాజేందర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల నియంత్రణ, ట్రాఫిక్ భద్రత, వ్యక్తిగత భద్రత, వివాహ వయస్సు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి జడ్జి మాట్లాడుతూ సెలవులకు ఇంటికి వెళ్లిన సమయంలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, రహదారులపై నడిచేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు

మిగతా 2 లో...

## "ప్రజాజ్యోతి" ఎఫెక్ట్

-భూ ఆక్రమణలతో ఆం 'బేజార్' కథనానికి స్పందించిన అధికారులు

-అక్రమంగా నిర్మించిన ర్యాంపును తొలగించిన సిబ్బంది

-ప్రజాజ్యోతి దినపత్రికను అభినందిస్తున్న ప్రజలు




**ఇల్లందు, జనవరి 7, ప్రజాజ్యోతి:** ఇల్లందు ఆమ్ బజార్ లో ప్రభుత్వ స్థలాల ఆక్రమణ ఆపై అక్రమ నిర్మాణాలపై ప్రచురితమైన భూ ఆక్రమణ లతో... ఆం 'బేజార్' అనే కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. బుధవారం ఆమ్ బజార్ లో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన ర్యాంపును అధికారులు సిబ్బందితో తొలగించారు. ప్రభుత్వ స్థలాల ఆక్రమణతో పాటు దర్జాగా నిర్మాణాల పట్ల నిష్పక్షపాతంగా కథనాలను ప్రతిరూపం చేసి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రజాజ్యోతి దినపత్రికను ప్రజలు, ప్రముఖులు అభినందిస్తున్నారు.



## 26 మంది మావోయిస్టుల లొంగుబాటు




(మొదటి పేజీ తరువాయి...)

, పిపిసిఎం –ముగ్గురు ,ఎసిఎం – ముగ్గురు పార్టీ సభ్యులు – 18 మంది. భద్రతా సంస్థల ప్రకారం, లొంగిపోయిన మావోయిస్టులు మార్వార్ ప్రాంతం ఒడిశా సరిహద్దులోని సుక్మాలో జరిగిన అనేక ప్రధాన నక్సలైట్ సంఘటనలలో పాల్గొన్నారు. "పూనా మార్గెం" ప్రచారం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు లు హింసను విడిచిపెట్టి గౌరవప్రదమైన జీవితానికి తిరిగి వచ్చే అవకాశాన్ని కల్పించడం లక్ష్యంగా ఛత్తీస్గఢ్ ప్రభుత్వం పెట్టుకుంది. లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వ పునరావాస విధానం కింద ఆర్థిక సహాయం, భద్రత, గృహనిర్మాణం, విద్య మరియు ఉపాధి కల్పించబడతాయి అని అధికారులు అన్నారు .**మావోయిస్టులు హింసా మార్గాన్ని విరమించుకోవాలి:** ఎస్పీ "హింస మార్గాన్ని విడిచిపెట్టి శాంతి అభివృద్ధి మార్గాన్ని స్వీకరించండి అని లొంగిపోయిన వారి పునరావాసం సురక్షితమైన భవిష్యత్తుకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది" అని సుక్మా పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చౌహాన్ మిగిలిన మావోయిస్టులకు విజ్ఞప్తి చేశారు.

# అట్టహాసంగా ప్రారంభమైన 69వ జాతీయస్థాయి అండర్–17 బాలుర కబడ్డీ పోటీలు





**పినపాక,జనవరి 07(ప్రజాజ్యోతి ):** 69వ జాతీయస్థాయి అండర్–17 బాలుర కబడ్డీ పోటీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం గ్రామంలోని జడ్పీ హెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో, కంది చారిటబుల్ ట్రస్ట్, మౌర్య టెక్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ జాతీయస్థాయి క్రీడా పోటీలను రాష్ట్ర పశుసంవర్ధక, పాడి అభివృద్ధి & మత్స్య, క్రీడలు & యువజన సేవల శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా & శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం ఐటిడిఏ పీఓ రాహుల్ తదితరులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి జిల్లాకు విచ్చేసిన మంత్రులు వాకాటి శ్రీహరి, ధనసరి అనసూయలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఘన స్వాగతం పలికారు. అనంతరం మణుగూరు ప్రధాన కూడలి నుంచి సీఎం టార్చ్ ర్యాలీని మంత్రి వాకాటి శ్రీహరి ప్రారంభించారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, యువకులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఏడూళ్ల బయ్యారం జడ్పీహెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ పతాకాన్ని మంత్రులు ఆవిష్కరించారు. జాతీయ కమిటీ పోటీల



సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన అందరి ని ఆకట్టుకుంది. అనంతరం బెలూన్లను గాలిలోకి వదిలి జాతీయ కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను ఉద్దేశించి "ఈస్ట్ ఆర్ వెస్ట్ – ఇండియా ఇస్ ది బెస్ట్, ఈస్ట్ ఆర్ వెస్ట్ – బయ్యారం ఇస్ ది బెస్ట్, భారత్ మాతాకీ జై" అంటూ నినాదాలు ఇచ్చారు. ఈ క్రీడా సంభరం చూస్తే సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చినట్లుగా ఉందన్నారు. కబడ్డీ అనేది మన దేశంలోనే పుట్టిన సంప్రదాయ క్రీడ అని, మన మట్టిలో పుట్టిన ఈ ఆటలు మన సంస్కృతి, సువాసనను ప్రపంచానికి చాటుతాయని అన్నారు. కబడ్డీ చెమటతో, శ్రమతో ఆడే క్రీడ అని, గెలుపు–ఓటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. దేశ చరిత్రలో తొలిసారిగా మారుమూల గిరిజన ప్రాంతమైన ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం గర్వకారణమన్నారు. ఈ పోటీల ద్వారా బయ్యారం గ్రామం పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతుందని తెలిపారు. వాజపేయి ప్రధానమంత్రి గా వున్నకాలంలో భారత్–పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా "గెలుపు–ఓటములకన్నా మనసులు గెలుచుకొని రావాలి" అన్న సందేశాన్ని గుర్తు చేస్తూ, బయ్యారానికి వచ్చిన క్రీడాకారులు కూడా ఇక్కడి ప్రజల మనసులు గెలుచుకొని వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ జాతీయస్థాయి కబడ్డీ పోటీలను బయ్యారం గ్రామంలో నిర్వహించేందుకు బాధ్యత తీసుకున్న కంది చారిటబుల్ ట్రస్ట్ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్రీడా పోటీల నిర్వహణ కోసం వారు సుమారు ఆరు నెలల పాటు శ్రమించి, ఏర్పాట్ల నుంచి ఆతిథ్యం వరకు సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు గెలుపు–ఓటములను సమానంగా స్వీకరించి, అనుభవాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. చిన్నపాటి తప్పిదాలతో ఓడిపోయినప్పుడు నిరాశ చెందకుండా, గెలుపు ఇచ్చే ఆనందాన్ని, ఓటమి ఇచ్చే పాఠాలను జీవితానికి తీసుకెళ్లాలని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన చిన్నారులందరికీ ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతమైన బయ్యారంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించటం ఎంతో సంతోషకరమన్నారు. గ్రామీణ స్థాయిలో యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఈ తరహా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఇప్పటికే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించామని, అదే విధంగా జాతీయస్థాయి పోటీలను కూడా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అన్ని విధాలా సహకరిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వచ్చి జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఇది మరచిపోలేని అనుభవంగా నిలుస్తుందని అన్నారు. ఈ పోటీల ద్వారా జిల్లా ఖ్యాతి దేశవ్యాప్తంగా మరింతగా పెరుగుతుందని, క్రీడల నిర్వహణలో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి, టోర్నమెంట్ అబ్జర్వర్ నిర్మల్ జంగ్డే, సర్పంచ్ చంద్రరావు, కంది చారిటబుల్ ట్రస్ట్ సుబ్బారెడ్డి, విశ్వ భరత్ రెడ్డి, తాసిల్దార్ గోపాల కృష్ణ, ఎంపీడీవో సంకీర్, ఎంపీఓ వెంకటేశ్వర రావు, క్రీడాశాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, విద్యా ర్థులు, అధికారులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల మరియు కళాశాలను సందర్శించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రాజేందర్

(మొదటి పేజీ తరువాయి...)

తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పరీక్షల సమయం కావడంతో ఒత్తిడిని అధిగమించి మంచి ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. తమ గ్రామాలకు వెళ్లినప్పుడు మాదకద్రవ్యాలు వినియోగిస్తున్న వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వల్ల భవిష్యత్ నాశనం అవుతుందని హెచ్చరించారు. విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి పెట్టి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని అన్నారు. చట్టానికి విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ టి బాలరాజు అధ్యక్షత వహించారు. ఉప ప్రిన్సిపాల్ శంకర్, ఉపాధ్యాయులు బాలకృష్ణ, శ్రీనివాస్, శారీరక విద్య ఉపాధ్యాయులు, పోలీస్ బృందం ఏఎస్ఐ ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.



# సీతారామ ప్రాజెక్ట్ మట్టిపై అధికారులు... లారీ మాఫియా కుమ్మక్కు ?

- గోరంత అనుమతులు.. కొండంత అక్రమ రవాణా

**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 7, ప్రజా జ్యోతి**



పాల్వంచ ప్రాంతంలో సీతారామ ప్రాజెక్ట్ మట్టిని అక్రమంగా తరలిస్తున్న వ్యవహారం కలకలం రేపుతోంది. ఇరిగేషన్ అధికారులు పాల్వంచకు చెందిన లారీ యజమానులు కుమ్మక్కై వేల సంఖ్యలో లారీల మట్టిని తరలిస్తున్నారనే ఆరోపణలు స్థానికుల నుంచి వెల్లువెత్తుతున్నాయి.ఇరిగేషన్ శాఖ అధికారులు ఇచ్చే అనుమతులు గోరంత మాత్రమే ఉంటే, వాస్తవంగా జరుగుతున్న మట్టి తరలింపు మాత్రం కొండంతగా ఉందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనుమతుల పేరుతో కొద్ది లారీలకే గ్రీన్ సిగ్నల్ ఇస్తూ, ఆ అనుమతులను అడ్డం పెట్టుకుని వందల లారీలను నిర్బంధం లేకుండా నడుపుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ వ్యవహారానికి బుధవారం పాల్వంచ మండల పరిధి లోని సోములగూడెం వద్ద జరిగిన సంఘటన అద్దం పడుతోంది. ఫారెస్ట్ అధికారులు అనుమానంతో మట్టి లారీలను ఆపి పరిశీలించగా, మూడు లారీల్లో ఒక్క లారీకి మాత్రమే చెల్లుబాటు అయ్యే అనుమతులు ఉండగా, మిగిలిన రెండు లారీలకు ఎలాంటి అనుమతులు లేవని తేలింది. దీంతో ఫారెస్ట్ అధికారులు ఆ రెండు లారీలను తమ అదుపులోకి తీసుకున్నారు. అయితే, ఇక్కడే అసలు కథ మలుపు తిరిగింది. లారీ యజమానులు వెంటనే ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేయడంతో, అనుమతి లెటర్ పంపిస్తాం అంటూ హామీ ఇవ్వడం వెనుక అధికార–లారీ యజమానుల మధ్య జరుగుతున్న లావాదేవీలు ఇట్టే అర్థమవుతున్నాయని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. మరింత ఆశ్చర్యకరంగా, ఫారెస్ట్ అధికారులు కూడా లారీలను సీజ్ చేయకుండా లెటర్ వచ్చాక చూసి పంపుతాం అని చెప్పడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

**కంచె చేను మేస్తే ఎలా?..** అన్న నానుడికి అక్షరార్థంగా చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులే తప్పుడు పనులను ప్రోత్సహిస్తే వ్యవస్థ ఎటువైపు సాగుతుందనే ప్రశ్న ప్రజల్లో ఉత్పన్నమవుతోంది. ఇరిగేషన్, ఫారెస్ట్ శాఖల మధ్య సమన్వయం పేరుతో అక్రమాలకు అడ్డుగోడగా నిలవాల్సిన వ్యవస్థే, అక్రమ రవాణాకు మార్గం సుగమం చేస్తోందన్న విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి, అనుమతుల జారీ నుంచి మట్టి తరలింపు వరకు సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే సీతారామ ప్రాజెక్ట్ మట్టి అక్రమ రవాణా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అడ్డుకట్ట లేకుండా కొనసాగుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

## పెరిక సంఘం జిల్లా కో ఆర్డినేటర్ల నియామకం

- జనవరి నెలాఖరుకు సంఘం నిర్మాణ కమిటీలను పూర్తి చేయాలి
- సంఘ రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి ముత్తయ్య



**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 7, ప్రజా జ్యోతి:** తెలంగాణలో పెరిక సంఘాన్ని పటిష్ట పరచడం కోసం గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వివిధ కమిటీలను నిర్మాణం పూర్తి చేయాలని తెలంగాణ పెరిక (పురగిరి క్షత్రియ) సంఘం రాష్ట్ర కమిటి నిర్ణయించినట్లు రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి ముత్తయ్య బుధవారం తెలిపారు. సంఘం విస్తరణలో బాగంగా రాష్ట్ర అద్యక్షులు యర్రంశెట్టి ముత్తయ్య, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్కర్సు ప్రభాకర్ వర్మ, ముఖ్య సలహాదారు చింతం లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో 10 మంది రాష్ట్ర నాయకులను జిల్లా కో ఆర్డినేటర్లుగా నియమించించినట్లు యర్రంశెట్టి ముత్తయ్య ప్రకటించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల కోఆర్డినేటర్లుగా ధనికుల కృష్ణ, కోట మల్లికార్జున్, కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ గా ఆక రాధాకృష్ణ, ఆదిలాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ గా కర్రే సురేందర్, మెదక్ జిల్లా కోఆర్డినేటర్ గా నట్టే మోహన్ రావు, నిజామాబాద్ జిల్లా కోఆర్డినేటర్ గా సంగాని హరికిషన్, మహబూబ్ నగర్ జిల్లా కోఆర్డినేటర్ గాబోడకుంటి సుధాకర్, నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ గా బొలిశెట్టి రంగారావు, ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ గా అంకతి వెంకటరమణ, వరంగల్ కోఆర్డినేటర్ గా అంకతి ఉమామహేశ్వరరావు ను నియమించినట్లు తెలిపారు. జిల్లా కోఆర్డినేటర్ గా నియమితులైన రాష్ట్ర నాయకులు వెంటనే వారి వారి జిల్లాల్లో గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీల నిర్మాణం జనవరి 31 వరకు పూర్తిచేయాలని ఎర్రంశెట్టి ముత్తయ్య జిల్లా కోఆర్డినేటర్లను ఆదేశించారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సంఘం నిర్మాణం చేయడంతో పాటు విద్యార్థి విభాగం, మహిళా విభాగం, యువజన విభాగం, రాజకీయ విభాగం విద్యాభివృద్ధి విభాగలను కూడా త్వరితగతిన నిర్మితం చేసి పెరిక కులస్తులను అన్ని రంగాలలో చైతన్యం చేసి, స్వసంఘీయుల అభివృద్ధిలో పాటుపడతామని ముత్తయ్య తెలిపారు.

## ఇసుక,కంకర అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలి

- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 7, ప్రజా జ్యోతి:** పాల్వంచ కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక,కంకర,మట్టి అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇసుక,గ్రావెల్,కంకరకు అనుమతులు లేకున్నా కాంట్రాక్టర్లు ప్రభుత్వ పనులలో అక్రమ పద్ధతిలో,దొడ్డిదారిన రవాణా చేసుకుంటూ పనులు చేస్తున్నారని ఆరోపించారు.స్టాక్ పాయింట్లు ఏర్పాట్లు చేసుకొని మరీ ఇసుక,కంకర దందా చేస్తున్న మామూళ్ల మత్తుకు అలవాటు పడిన కొంతమంది మైనింగ్,ఫారెస్ట్,రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు.ఫిర్యాదులు వచ్చినప్పుడు నాలుగు రోజులు హడావుడి చేయడం తర్వాత అటువైపున కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు.అదేవిధంగా నియోజకవర్గంలో ఎవరు ఎన్నికల్లో గెలిచినా ఇసుక ర్యాంప్ లు నడవకుండా ఉద్దేశపూర్వకంగా కుట్రలు చేసి లక్షల రూపాయలు నెలవారీ మమూళ్ళు వసూలు చేసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి పడేలా చేస్తున్నారని ధ్వజమెత్తారు.ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రమ ఇసుక,కంకర,గ్రావెల్ తవ్వకాల్లో లక్షల రూపాయలు చేతులు మారుతున్న వైనంపై,పరోక్షంగా సహకరిస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తక్షణం నియోజకవర్గ పరిధిలో ఇసుక రీచ్ ల సర్వే నిర్వహించి ఇసుక ర్యాంప్ లు తెరవాలని, అదేవిధంగా గ్రావెల్ క్వారీలకు అనుమతులు మంజూరు చెయ్యాలని , బిల్లు తో కూడిన కంకర అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చెయ్యాలని కోరారు, లేని పక్షంలో జేబీపీ తరుపున పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు,నాగుల రవికుమార్,నిట్ట నరసింహరావు,ప్రమోద్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరిగేలా కృషి చేయాలి

- జిల్లా విద్యాశాఖ అధికారిని నాగలక్ష్మి




**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 7, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2026వ సంవత్సరానికి సంబంధించి ముద్రించిన క్యాలెండర్ డైరీ లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి బి నాగలక్ష్మి తమ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ డైరీ, క్యాలెండర్ లు ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా కర దీపికగా ఉందన్నారు, ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.ఈ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా అధ్యక్షులు బి. మురళీమోహన్, మల్లెంపాటి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు, వి వరలక్ష్మి ఎం రాజయ్య, జిల్లా కార్యదర్శులు, డి దాసు, ఎం పద్మారాణి,ఎస్కే యాకూబ్ పాషా, పాల్వంచ మండల అధ్యక్షులు యం. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జి హరి సింగ్, జిల్లా సోషల్ మీడియా సభ్యులు బి మంగీలాల్ పాల్గొన్నారు.

## మైనార్టీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎండీ యాకూబ్ పాషా ఎన్నిక





యం.డి. యాకూబ్ పాషా
రాష్ట్ర అధ్యక్షులు



సయ్యద్ యూసుఫ్ ఫైసల్
రాష్ట్ర ప్రధానకార్యదర్శి

**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 7, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర మైనారిటీ అసోసియేషన్ సమావేశం బుధవారం హైదరాబాద్ మెహదీపట్నంలో నిర్వహించారు, ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన ఎండీ. యాకూబ్ పాషాను, హైదరాబాద్‌కు చెందిన న్యాయవాది సయ్యద్ యూసుఫ్ ఫైసల్ ను ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాకూబ్ పాషా మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీలు ఎదుర్కొంటున్న ప్రధానమైన విద్య,ఉపాధి,సంక్షేమానికి సంబంధించిన సమస్యలు ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోకుండా పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. మైనారిటీలకు సంబంధించిన విధానాలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలో అమలవ్వాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.అలాగే మైనారిటీలకు విద్య,ఉపాధి రంగాల్లో అవగాహన కల్పించడంతో పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో అర్హులకు అందేలా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అవసరమైతే ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాలకు కూడా వెనకాడబోమని, మైనారిటీల హక్కుల పరిరక్షణ కోసం సంఘం ఎప్పుడూ ముందుండి పనిచేస్తుందని యాకూబ్ పాషా పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ యూసుఫ్ ఫైసల్ మాట్లాడారు .ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు సయ్యద్ అర్షద్, స్వరాజ్, శైలేందర్ సింగ్, నసీర్ ఖాన్, సిద్ధిఖీ తహసీన్ ఫాతిమా, నిసార్ ఖాన్ పాల్గొన్నారు.

## పూసుగుప్పలో ఆరోగ్య శిబిరం



**చర్ల, జనవరి 06: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం మొబైల్ డాక్టర్ సచిన్ ఆధ్వర్యంలో పూసుకుప్ప గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు . అదేవిధంగా స్కూల్ లో హెల్త్ క్యాంప్ నిర్వహించి అనంతరం బాలింతలను సందర్శించి వారికి తగు సూచనలు ఇచ్చారు .ఈ వైద్య శిబిరంలో చిరువ్యాధులతో బాధపడుతున్న 60 మందికి వైద్యం అందించటం జరిగినది. ఈ సందర్భగా డాక్టర్ సచిన్ మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరిస్తూ విద్యార్థులకు హ్యాండ్ వాష్ టెక్నిక్స్ వివరించి స్వయం గా విద్యార్థుల గోళ్లు కత్తిరించి గోర్లు పెంచుకోవటం వలన వచ్చే నష్టాలు వివరించటం జరిగినది.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ లక్ష్మణ్ హెల్త్ సూపర్వైజర్ రామ్ ప్రసాద్,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ గీత, మొబైల్ స్టాఫ్ నర్స్ దీక్షిత్, ఆశ కార్యకర్త లావణ్య పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు రగ్గులు పంపిణీ



**చర్ల, జనవరి 07: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం సింగసముద్రం గ్రామంలోని జివిఎస్ ఎస్ చైల్డ్ కేర్ సెంటర్ కు చెందిన 125 మంది నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం ఆధ్వర్యంలో రగ్గులు , గిఫ్ట్ ప్యాకెట్లు, సబ్బులు, పేస్ట్, బ్రష్, పౌడర్, ఆటబొమ్మలు సీనియర్ జర్నలిస్టు దొడ్డా ప్రభుదాస్, సింగ సముద్రం పాఠశాల హెచ్ ఎం. వెంకటకృష్ణ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పేద విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు.విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మురళీకృష్ణా రెడ్డి. రాము, సతీష్, డేకేర్ సెంటర్ సిబ్బంది ఐ. రాజమ్మ, పూజారి లక్ష్మినారాయణ, సౌజన్య, అనూష, సీనియర్ జర్నలిస్టు దొడ్డా ప్రభుదాస్ లు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ 2026 నూతన కార్యవర్గం ఎన్నిక




**దమ్మపేట,జనవరి. 07,(ప్రజాజ్యోతి):** దమ్మపేట మండల కేంద్రంలో ఉన్న వాసవి భవన్‌లో 2026 సంవత్సరానికి వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారామల్లికార్జునరావు పర్యవేక్షణలో ఈ ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగింది. సమావేశంలో సభ్యుల ఏకగ్రీవ సమ్మతితో, అధ్యక్షుడిగా బచ్చు రవి చంద్ర, కార్యదర్శిగా ముత్త పుల్లారావు,ఖజానాదారుగా మహంకాళి జగదీష్, ప్రాంతీయ కార్యదర్శిగా మండవల్లి సురేష్ ఎంపికయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, వాసవి క్లబ్ లక్ష్యాలను మరింత బలంగా అమలు చేస్తూ, సేవా కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులతో పాటు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు దారా ప్రసాద్, అత్తలూరు పోసి, సాయి, ప్రదీప్ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలి

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 7, ప్రజా జ్యోతి**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఐడిఓసి లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి బుధవారం జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారుల భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు లఘు చిత్రాలను రూపొందించి సినిమా థియేటర్లలో ప్రదర్శించాలన్నారు.అదేవిధంగా ప్రతి సంవత్సరం జనవరి నెలలో నిర్వహించే జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలు, శిక్షణా కార్యక్రమాలు, వాహనదారులకు అవగాహన శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై ప్రత్యేక ప్రచారం చేపట్టాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా రహదారులపై ఉన్న గుంతలను వెంటనే గుర్తించి పూడ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు.రహదారులపై గుంతలను పూడ్చే బాధ్యత సంబంధిత ప్రతి శాఖకూ ఉందని అన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటి నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ఇందుకు అనుగుణంగా బ్లాక్ స్పాట్ల మ్యాప్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.కొత్తగూడెం పట్టణంలో రైల్వే స్టేషన్ పరిసరాలు లక్ష్మీదేవిపల్లి మోర్ సూపర్ మార్కెట్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే కొత్తగూడెం పట్టణంలోని ఫుట్‌పాత్‌ల వెంట ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న చిరు వ్యాపారులను అనువైన ఇతర ప్రాంతాలకు తరలించేందుకు తగిన స్థలాన్ని గుర్తించాలని అన్నారు. భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లోని ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను మరమ్మత్తులు చేసి సక్రమంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్, ఆర్ అండ్ బీ, వైద్య శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుని చట్ట ప్రకారం జైలు శిక్షలు విధించేలా చర్య లు చేపట్టాలని తెలిపారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలు అమలు చేయాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా పోలీస్ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.

## ఉద్యోగు ఉయపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

- **టి పి టి ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి రామాచారి**
- **సమస్యల సాధనకై పోరాటాలే శరణ్యం**
- **డి ఎ బకాయిలు, పి ఆర్సీ ని వెంటనే ప్రకటించాలి**



**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 7, ప్రజా జ్యోతి:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెన్షనర్ల పట్ల గత పాలకులు వ్యవహరించిన తీరుగానే ప్రస్తుత పాలకుల వ్యవహార శైలి ఉందని, పాలకులు ఇప్పటికైనా తమ వైఖరిని విడనాడాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మాజీ రాష్ట్ర కార్యదర్శి , రాష్ట్ర అకడమిక్ సెల్ సభ్యులు రామాచారి అన్నారు, టి పి టి ఎఫ్ కాంపెయిన్ లో భాగంగా క్రీడా పాఠశాల కిన్నెరసానిలో పాల్వంచ మండల అధ్యక్షులు బర్మావత్ సుక్యా అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్లకు పెండింగ్ లో బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బకాయిలను ప్రతినెల 700 కోట్లు చెల్లిస్తామని హామీ ఇచ్చి 9 నెలలు గడుస్తున్న కేవలం మూడు మాటలు మాత్రమే అరకొర చెల్లింపులు చేయడం సరికాదని,బకాయిల మొత్తం చెల్లింపులకు కాలయాపన ఎందుకని ప్రశ్నించారు. పొదుపు చేసుకున్న సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం వాడుకోవడమే కాక చెల్లించకుండా జాప్యం చేయడం సరికాదని, ఇచ్చిన హామీ ప్రకారం మొత్తం పెండింగ్ బకాయిలను ఇప్పటికైనా వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి రామాచారి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యారంగం పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని, భాషా పండితుల, పీఈటి పోస్టులను పాఠశాల సహాయకులుగా అప్గ్రేడ్ చేయకుండా జాప్యం చేస్తున్నదని, సమ్మె సందర్భముగా గిరిజన సంక్షేమ సిఆర్టి లకు ఎం టి ఎస్ ఇస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడిచిన అమలుకు నోచుకోలేదని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు గత 13 సంవత్సరాల నుండి పోస్టులు మంజూరు చేయబడలేదని..ఈ విషయాలను అధికారుల, మంత్రుల దృష్టికి ఎన్ని మార్లు తీసుకెళ్లినప్పటికీ పరిష్కరించబడటం లేదని, ఇది ప్రభుత్వ సాచివేత ధోరణకు నిదర్శనం అని అన్నారు. సమస్యల పరిష్కారానికి పోరాటాల శరణ్యమని ఉపాధ్యాయులు అందరూ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి,రాష్ట్ర అకడమిక్ సెల్ సభ్యులు మునిగడుపు రామాచారి, మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ చందు, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం పి వెంకటేశ్వర్లు, పాల్వంచ మండల అధ్యక్షులు బర్మావత్ సూక్యా, ప్రధాన కార్యదర్శి రామనాథం,జిల్లా కార్యదర్శి ఉమాదేవి , పాఠశాల ఉపాధ్యాయనీ.. ఉపాధ్యాయులు శంకర్, స్వరూప రాణి,యస్.బాలు, ఇంగ్లీష్‌బాలు,సతీష్ కుమార్,పద్మావతమ్మ, భగవాన్ దాస్,కోటేశ్వరరావు, రామ్ ధన్,విజయమ్మ, కృష్ణ, రవి,అంజయ్య,శశిజ్ఞత, వెంకన్న,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సాంకేతికతను రైతులకు అందించటమే లక్ష్యం

- **రైతులకు శాస్త్రవేత్తలతో ముఖాముఖి**
- **రేపు వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతుమేళ**
- **ముఖ్య అతిథులుగా హాజరుకానున్న మంత్రులు తుమ్మల, ఉత్తమ్, ఎమ్మెల్యే జారే**



**అ శ్వారావుపేట , జనవరి 07, ప్రజా జ్యోతి :** రైతులకు అధునాతన వ్యవసాయంలో నూతన సాంకేతికతను అ ందించ డ మే లక్ష్యంగా ఈనెల 9వ తేదీ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ కళాశాలలో రైతు మేళా నిర్వహిస్తున్నమని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని వ్యవసాయ కళాశాల అసోసియేట్ హేమంత్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక వ్యవసాయ కళాశాల ఆవరణంలో రైతు సంఘం నాయకులతో కలిసి రైతు మేళాకు సంబంధించి అసోసియేటెడ్ హేమంత్ పత్రిక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వివిధ రకాల పంటలు అవగాహన కల్పించేందుకు పూర్తి సమాచారంతో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వ్యవసాయంలో రైతులకు నూతన సాంకేతికతను అందించాలని ఉద్దేశంతో శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందన్నారు. రైతులకు సాగు ఖర్చు తగ్గించడం కోసం అవసరమైన యంత్ర పరికరాలను వాటి పనితీరును వివరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో మంచి ఫలితాలు సాధించిన ఉత్తమ రైతుల అనుభవాలను రైతులకు వివరించి వారు చేపట్టిన పద్ధతులను రైతులు చేపట్టేలా సమాయత్తం చేస్తామన్నారు. రైతులు సహజ వ్యవసాయానికి మొగ్గు చూపేలా చూడడంతోపాటు సాగు సమస్యలను చేడపేడలపై శాస్త్రవేత్తలు వివరిస్తారన్నారు. ఈ రైతు మేళాలో శాస్త్రవేత్తలతో పాటు సంబంధిత అధికారులు అందరూ అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్,ప్లాంట్స్& ఫ్యాక్టరీస్ సీనియర్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, రైతు సంఘం నాయకులు బండి భాస్కర్,మొగళ్లపు చెన్నకేశవరావు, సొసైటీ డైరెక్టర్ నిర్మల పుల్లారావు,కె.వి సత్యనారాయణ, జ్యేష్ట సత్యనారాయణ చౌదరి, పలువురు వ్యవసాయ కళాశాల సిబ్బంది, ఆయిల్ ఫెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం వేదికగా మెచ్చా నాగేశ్వరరావుకు కేటీఆర్ ప్రత్యేక ప్రశంసలు

- **అశ్వారావుపేటలో పార్టీ బలోపేతానికి మెచ్చా నాయకత్వమే కారణం – కేటీఆర్**





**దమ్మపేట,జనవరి.07,(ప్రజాజ్యోతి):** ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) సమక్షంలో నిర్వహించిన 'ఆత్మీయ అభినందన సభ' రాజకీయంగా కీలకంగా మారింది. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సాధించిన విజయాలకు గుర్తింపుగా ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.ఈ సభలో ప్రధాన ఆకర్షణగా అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నిలిచారు. సభకు హాజరైన మెచ్చా నాగేశ్వరరావును చూసిన వెంటనే కేటీఆర్ ముందుకు వచ్చి సాదరంగా ఆహ్వానించి, కరచాలనం చేసి, ఆత్మీయంగా అలింగనం చేసుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో మెచ్చా నాగేశ్వరరావు పోషిస్తున్న కీలక పాత్రను కేటీఆర్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించారు. "అశ్వారావుపేట నియోజకవర్గంలో పార్టీకి బలమైన పునాది వేయడంలో మెచ్చా నాగేశ్వరరావు నాయకత్వం స్పష్టంగా కనిపిస్తోంది. కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం, ఐక్యత కనిపించడానికి ఆయన నిరంతర కృషే కారణం" అని కేటీఆర్ పేర్కొన్నారు.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు భారీగా విజయం సాధించడంలో మెచ్చా నాగేశ్వరరావు వ్యూహాత్మక నాయకత్వం కీలకంగా నిలిచిందని పార్టీ నేతలు అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణ, కార్యకర్తల సమన్వయంపై కేటీఆర్ – మెచ్చా నాగేశ్వరరావు మధ్య సుదీర్ఘంగా చర్చ జరిగింది.ఈ 'ఆత్మీయ అభినందన సభ'లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను కేటీఆర్ అభినందించగా, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేశారు.

# ప్రజా ప్రభుత్వంలోనే చర్చిల అభివృద్ధి : ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఇల్లెందు, జనవరి 7, ప్రజాజ్యోతి:**రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, అందులో భాగంగానే చర్చిల అభివృద్ధి ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం క్రిస్మస్ వేడుకల్లో భాగంగా సిఈఆర్ క్లబ్ లో క్రిస్మస్ కేకును కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏసుక్రీస్తు సమస్త జనులకు మంచి చేయాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో విరాజిల్లాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో పేదలందరికీ అందేలా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, క్రైస్తవ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని వినతి



**ఇల్లెందు టౌన్, జనవరి 7, ప్రజాజ్యోతి:** పట్టణంలోని 18వ వార్డులోని ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుధవారం ఇల్లెందు సీఐ తాటిపాముల సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాల పక్కనుండే ఇరుకు రహదారులు భారీ వాహనాలు వెళుతున్న క్రమంలో విద్యార్థుల ప్రాణాలకు హాని ఉన్నట్లు తెలిపారు. అనునిత్యం లారీలు, కార్లు, ట్రాలీలు అతివేగంగా ఇరుకు రహదారిలో ప్రయాణిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు పాఠశాల నుండి బయటకు వచ్చే క్రమంలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. స్పందించిన సీఐ తాటిపాముల సురేష్ ఆ ప్రాంతాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకుడు అను పాల్గొన్నారు.

# రామాలయాన్ని దర్శించుకున్న సీబీఐ మాజీ జేడీ లక్ష్మినారాయణ



**భద్రాచలం, జనవరి 7,ప్రజాజ్యోతి :**భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయాన్ని బుధవారం సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం తరపున వేద ఆశీర్వచనం అందజేయగా శాలువతో సత్కరించి దేవస్థానం తరపున జ్ఞాపికను దేవస్థానం ఈవో కె.దామోదరరావు అందజేశారు. అదేవిధంగా రాపత్తు సేవల్లో భాగంగా రామయ్యకు పంచాయతీ కార్యాలయంలో రాపత్తు సేవ నిర్వహించారు.

# క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారికి ఆర్థిక సహాయం



**భద్రాచలం, జనవరి 7,ప్రజాజ్యోతి :**దుమ్ముగూడెం మండలం, బురవేముల గ్రామం కు చెందిన క్యాన్సర్‌తో బాధపడుతున్న ముళ్ళపూడి సేయన్స్ వీర అనే ఐదు సంవత్సరాల బాబుకి మన సమాచారం గ్రూపు తరఫున 6000/– వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సోమశేఖర్ గారు, గ్రూప్ అడ్మిన్ రాజా కిరణ్ గారు, శాంతరావు గారు, రవి గారు, గోపి గారు తదితరులు పాల్గొ న్నారు. బాబు తండ్రి ముల్లపూడి సత్య భాస్కర్, ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తుంటాడు. తండ్రి భాస్కర్ ప్రైవేట్ జాబ్ చేస్తున్నప్పటికీ, కొడుకు మీద ప్రేమతో ఇప్పటివరకు కొన్ని లక్షలు అప్పుచేసి వైద్యం చేయించారు. ప్రస్తుతం వారి ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉందని తెలుసుకొని ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు.

# సాంస్కృతిక వారసత్వ శాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం మధ్య ఎంవోయు



**భద్రాచలం, జనవరి 7,ప్రజాజ్యోతి :**తెలంగాణ సాంస్కృతిక వారసత్వ శాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం (అటానమస్ )మధ్య బుధవారం అవగాహన ఒప్పందం కుదిరి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక వారసత్వ శాఖ డైరెక్టర్ అర్జున రావు,డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పి నాగరాజు సమక్షంలో అవగాహన ఒప్పందం పై సంతకాలు చేసిన అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు తెలంగాణ ప్రాంతంలోని చారిత్రక, సాంస్కృతిక వారసత్వంపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని, వారసత్వ పరిరక్షణ, పరిశోధన, ఫీల్డ్ విజిట్లు, శిక్షణ కార్యక్రమాలు, అతిథి ఉపన్యాసాలు వంటి అకడమిక్ కార్యక్రమాలను సంయుక్తంగా నిర్వహించేందుకు ఈ ఎంవోయు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ఒప్పందం విద్యార్థుల జ్ఞానం, నైపుణ్యాలను అభివృద్ధి చేసి వారసత్వ సంరక్షణలో భాగస్వామ్యాన్ని పెంపొందిస్తుందని,ఈ ఒప్పందానికి అంగీకరించిన తెలంగాణ సాంస్కృతిక వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావును భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల్లో 5 నుంచి 9 తరగతుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- **గురుకుల ప్రవేశ పరీక్షకు జనవరి 21 వరకు దరఖాస్తుల స్వీకరణ**



**అన్నపురెడ్డిపల్లి, జనవరి 7, ప్రజా జ్యోతి:**తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో వివిధ శాఖల ద్వారా నిర్వహించబడుతున్న గురుకుల పాఠశాలల్లో 5 నుంచి 9 తరగతుల వరకు ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు అన్నపురెడ్డిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ టి బాలరాజు తెలిపారు.ప్రస్తుతం చదువుతున్న స్టడీ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు నకలులతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలతో జనవరి 21 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 2026 ఫిబ్రవరి 22న ఉదయం 11 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# మందలపల్లిలో సీసీ రోడ్డు పనులు పరిశీలించిన ప్రజాప్రతినిధులు





**దమ్మపేట, జనవరి.07, (ప్రజా జ్యోతి):** దమ్మపేట మండలం , మందలపల్లి గ్రా మంలో సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాల మార్పు, మరమ్మత్తు పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులను సంబంధిత శాఖ అధికారులతో కలిసి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్, గ్రామ సర్పంచ్ గుజ్జుల శ్రీనివాసరావు పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల నాణ్యత, భద్రతా ప్రమాణాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని జరుగుతున్న అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి తమ వంతు కృషి కొనసాగిస్తామని ప్రజాప్రతినిధులు తెలిపారు.

# నిరుద్యోగ యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- భద్రాచలం ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్‌రాజు



**భద్రాచలం, జనవరి 7,ప్రజాజ్యోతి :** నిరుద్యోగులైన గిరిజన యువతీ యువకులు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. బుధవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని వైటీసీలో గిరిజన యువతి యువకులకు గెస్ట్ సర్వీస్ అసోసియేట్, ఎలక్ట్రానిక్ హార్డ్వేర్, డ్రోన్ సర్వీస్ ఎలక్ట్రీషియన్ శిక్షణ అందిస్తున్న కేంద్రాన్ని ఆయన సందర్శించారు. శిక్షణ తీసుకుంటున్న యువతీ యువకులకు అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన యువకులకు పలు సూచనలు ఇస్తూ పై చదువులు చదువుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఐటీడీఏ ద్వారా వివిధ కోర్సులలో వృత్తి నైపుణ్యాలకు సంబంధించిన శిక్షణలు యువతి, యువకులు శ్రద్ధగా నేర్చుకొని వివిధ ప్రైవేట్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు పొంది కుటుంబాలను పోషించుకోవాలని అన్నారు. 60 రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో యువతీ యువకులు శిక్షణ ఏజెన్సీల కోఆర్డినేటర్లు ఇస్తున్న సూచనలను అవగాహన చేసుకొని నైపుణ్యాలు పెంపొందించుకోవాలని అన్నారు. డ్రోన్ సర్వీస్ ఎలక్ట్రీషియన్ శిక్షణ చేసిన యువతి యువకులకు నూతనంగా వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులు రావడంతో డ్రోన్ ద్వారానే వ్యవసాయానికి సంబంధించి అన్ని పనులు చేసుకోవచ్చని అన్నారు. గెస్ట్ సర్వీస్ అసోసియేట్ మరియు ఎలక్ట్రానిక్ హార్డ్వేర్ శిక్షణ పూర్తి చేసుకున్న యువతీ యువకులకు హైదరాబాదులో వివిధ ప్రైవేటు రంగములలో పనిచేయడానికి అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ తీసుకుంటున్న యువతీ యువకులకు శిక్షణ పూర్తయ్యే వరకు ఉచిత వసతి భోజన సౌకర్యాలు కల్పిస్తున్నందున చాలా శ్రద్ధగా శిక్షణ తీసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని అన్నారు. అనంతరం శిక్షణ తీసుకుంటున్న యువతీ యువకులకు శిక్షణకు సంబంధించిన మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, వివిధ కోర్సుల శిక్షకులు శ్రీనివాస్, అరుణ, సులోచన, అబ్దుల్, భవాని, అనూహ్య, వినీత, సమ్మయ్య యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష



**కొత్తగూడెం సింగరేణి, జనవరి 7 – ప్రజాజ్యోతి:** సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఈనెల 26 వ తేదీన నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్ వేడుకలలో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ పై కొత్తగూడెం లో ఉన్న వివిధ పాఠశాలల, కళాశాలల నుండి వచ్చిన పిఈటి లతో డిజిఎం(పర్సనల్)లు బి.శివకేశవ రావు, ముకుంద సత్యనారాయణ, పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు బుధవారము సింగరేణి ప్రధాన కార్యాలయము లో సమీక్షించారు. ఈ సందర్భముగా వారు పాఠశాలల, కళాశాలల నుండి వచ్చిన పిఈటి లతో 77వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ వేడుకలలో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాల గురించి ఎవరెవరు ఏమేమి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారో, ఎంత మంది విద్యార్థులు పాల్గొంటారో వివరముగా అడిగి తెలుసుకున్నారు. ఈ యొక్క వేడుకలలో మన సంప్రదాయాలు ఉట్టి పడేలా ప్రదర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేయటం లో సహాయ పడాలని అన్నారు. ఈ కార్యక్రమములో బి.శివకేశవ రావు, ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం కే.శివకుమార్, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్ కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, వెల్ఫేర్ పిఏ వర ప్రసాద్, బిఎస్‌జి కొ ఆర్డినేటర్ పి.సాయి నిరంజన్, సీనియర్ రోవర్ స్కౌట్ లీడర్లు వి.వెంకట స్వామి, ఎల్.గోపాల కృష్ణయ్య మరియు పాఠశాలల, కళాశాలల నుండి వచ్చిన పిఈటి లు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తాటి వెంకటేశ్వర్లు



**దమ్మపేట, జనవరి. 07, (ప్రజాజ్యోతి):** ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఐటీ & మున్సిపల్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ను బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా చర్చ జరిగినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, పువ్వాడ అజయ్ గారు, జిల్లా పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన దిండిగల



**ఇల్లందు, జనవరి 7, ప్రజాజ్యోతి:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచి గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సన్మానానికి బుధవారం ఖమ్మంకు వచ్చిన మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర స్వగృహంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందజేసి స్వాగతం పలికారు. పంచాయతీ ఎన్నికల్లో సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో సైతం ఇలానే పార్టీ శ్రేణులు కష్టపడి విజయాలు సాధించేందుకు కృషి చేయాలని కేటీఆర్ సూచించినట్లు దిండిగాల రాజేందర్ తెలిపారు.

## రజబలినగర్‌లో పెద్దిరెడ్డిగూడెం సర్పంచ్, ఉపసర్పంచ్ పర్యటన

- గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం , మౌలిక వసతుల కల్పనకు హామీ





**అన్నపురెడ్డిపల్లి, జనవరి 7, ప్రజా జ్యోతి:** అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని అన్నపురెడ్డిపల్లి మండలం, పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీకి చెందిన రజబలినగర్ గ్రామాన్ని సర్పంచ్ సున్నం నాగభూషణం, ఉపసర్పంచ్ వేముల నరేష్ బుధవారం సందర్శించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన అనంతరం గ్రామ ప్రజల కోరిక మేరకు తొలిసారిగా వారు గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామస్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలపై అవగాహన పొందారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై గ్రామ పెద్దలతో చర్చించారు.ఈ పర్యటనలో భాగంగా గ్రామంలో కొనసాగుతున్న ప్రాథమిక పాఠశాలను సర్పంచ్, ఉపసర్పంచ్‌లు సందర్శించారు. పాఠశాలలోని తరగతి గదులు, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులను పరిశీలించారు. అలాగే విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల హాజరు, అభ్యసన స్థాయి అంశాలపై మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ ద్వారా వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువు పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామపంచాయతీ ద్వారా తక్షణమే పలు మౌలిక వసతులు కల్పించాలని సర్పంచ్, ఉపసర్పంచ్‌లను కోరారు. స్పందించిన సర్పంచ్ సున్నం నాగభూషణం మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజలు కోరిన వసతులను దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం శాంతినగర్ నుంచి రజబలినగర్ వరకు రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని గుర్తుచేశారు.ఉపసర్పంచ్ వేముల నరేష్ మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన ఏ సమస్యైనా తమ దృష్టికి తీసుకురావాలని, తాము ఇరవై నాలుగు గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు.అదేవిధంగా గ్రామంలో త్వరలో సోలార్ దీపాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్, ఉపసర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,ఎర్రగుంట తెలుగు ఉపాధ్యాయులు మోతిలాల్‌తో పాటు మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సిద్ధం కావాలి

- సీపీఐ శత వసంతాల ముగింపు భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి.
- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం

**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 7, ప్రజా జ్యోతి:** రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సీపీఐ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వర రావు భవన్ లో 27 డివిజన్ ల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఎన్నికలు లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పాల్వంచను అన్ని రంగాల్లోఅభివృద్ధి చేసేందుకు కార్పోరేషన్ ఎన్నికలు తీసుకొచ్చిన ఘనత సీపీఐ కి, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కె దక్కుతుంది అని అన్నారు. రాజకీయ లబ్దికోసం గత ప్రజాప్రతినిధులు పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరగకుండా అడ్డుపడ్డారని, ఎన్నికల హామీలో భాగంగా కమ్యూనిస్టు పార్టీ ఎంఎల్ ఏ గా తనను గెలిపిస్తే పాల్వంచకు ఎన్నికలు నిర్వహిస్తానని హామీ ఇచ్చిన కూనంనేని దానిని నిలబెట్టుకున్నారని అన్నారు. పాల్వంచ సమగ్రాభివృద్ధికి సిపిఐ కట్టుబడి ఉందని, అధిక స్థానాలలో సిపిఐ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని, కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఐ శతాబ్ద కాల చరిత్ర ప్రజల కోసం చేసిన త్యాగాలు, పోరాటాలతో నిండి ఉందని. కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతోందని , దేశంలో పెరుగుతున్న అసమానతలు, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు అవసరమని పిలుపునిచ్చారు. జనవరి 18న జరిగే బహిరంగ సభకు పాల్వంచ పట్టణ నుండి ప్రజలు దండుగా కదలిరావాలని ఆయన కోరారు. ఈ సభ కమ్యూనిస్టు ఉద్యమానికి దిశానిర్దేశం చేసే చారిత్రాత్మక సభగా నిలవబోతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, వీ పద్మజా, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, వల్లపు యాకయ్య, చెరుకూరి శేఖర్, బాబు, ఎండీ అస్లాం, మన్నెం వెంకన్న, మడుపు ఉపేంద్ర చారి, ఎస్ ఏ రెహమాన్, బిక్కులాల్, వాడే లక్ష్మీ, , బీమా నాయక్, శంకర్, తులసీరామ్, ఇరుకు రామారావు, వెంకటరత్నం, ఆదినారాయణ, రాజేష్ నాయక్, జిలానీ, రవి, చర్ప శ్రీను, బాబురావు, శెట్టి చేరాలు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.










## నాడు మంత్రి తుమ్మల నాటిన విత్తనం...

# నేడు మహావృక్షమైంది

- వ్యవసాయకళాశాల మంత్రి తుమ్మల మానసపుత్రిక
- ఇక్కడ చదివిన విద్యార్థులు అనేక రంగాల్లో స్థిరపడ్డారు
- ఈ కళాశాల వలన వ్యవసాయ, ఉద్యానవన పంటలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా హబ్ గా మారింది
- ఆధునిక వ్యవసాయంలో ఈ కళాశాలది చెరగని ముద్ర
- ఈ కళాశాల అభివృద్ధిపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సంతకం

**వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అంటే ముందు చూపు ఉన్న నేతగా దీర్ఘ కాలిక పనులు చేపట్టడంలో దిట్ట అనే పేరు గడించారు. అత్యధిక గిరిజన ప్రాంతం కలిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వ్యవసాయ ఆధారిత రైతు కుటుంబాలు అత్యధికంగా జీవిస్తు న్నాయి. అశ్వారావుపేట వంటి ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయకళా శాల ఏర్పాటు చేస్తే వ్యవసా యంలో ఈ ప్రాంతంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంతో అభివృద్ధిచెందుతుందని ముందు చూపుతో నేటి వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాడు వ్యవసాయ కళాశాలకు శ్రీకారం చుట్టడమే నేటి కలల సాకారానికి సాధ్యమైంది. మంత్రి తుమ్మల ఆలోచనతో అప్పటి వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న వ్యవసాయ ముఖచిత్రమే పూర్తిగా మారిపో యిందనటంలో సందేహం లేదు.**

● అశ్వారావుపేట, ప్రజాజ్యోతి

వ్యవసాయ, ఉద్యానవన పంటలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా హబ్ గా మారింది అన్న ఈ ప్రాంత రైతులు అధునాతన వ్యవసాయ ఉద్యానవన పంటలకు ఆదర్శంగా నిలుస్తు న్నారు అన్న వారి వెనక వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తల కృషిని మరువలేం.. ఈ ప్రాంత రైతులకు వ్యవసాయం కొత్త పుంతలు తొక్కడంలో ఈ కళాశాల ఒక వరవడిని తీసుకొ చ్చింది . హైదరాబాద్ లోని రాజేందర్ నగర్ తర్వాత అశ్వా రావు పేటలోనే వ్యవసాయ కళాశాల ప్రారంభోత్సవం జరు పుకుందంటే కేవలం మంత్రి తుమ్మల కృషి పట్టుదలే కారణం.

**వ్యవసాయ కళాశాల తుమ్మల మానస పుత్రిక**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**

తొలినుంచి ముందుచూపుతో వినూత్నమైన ఆలోచనలతో ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ఆలోచిస్తారటంలో మంత్రి తుమ్మల చేపట్టిన అనేక సంస్కరణలే నిదర్శనం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మంత్రివర్గంలో మంత్రిగా విధులు చేప ట్టిన తుమ్మలను మీకు ఏమి కావాలి బ్రదర్ అని ఎన్టీఆర్ అడ గగానే నా ప్రాంతానికి వ్యవసాయ కళాశాల మంజూరు చేయమని అందుకు కావలసిన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పడంతో తుమ్మల నాగేశ్వరరావు నిబద్ధత, ఆలోచనలు నచ్చిన ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తక్షణమే వ్యవసాయ కళాశా లను మంజూరు చేశారు. 1989వ సంవత్సరంలో శంకు



స్థాపన చేసితొలిసంవత్సరం 35 మంది విద్యా ర్థులతో ప్రారంభమైన కళాశాల నేడు 475 మంది విద్యార్థులతో నిర్వహించ బడుతుందంటే మంత్రి తుమ్మల ప్రణా ళిక ఏంటో అర్థమవుతుంది.

**అనేక రంగాల్లో ఈ కళాశాల విద్యార్థులు**

విద్యార్థులు చదువుకునేందుకు ఇక్కడ మంచి వాతావరణం ఉంటుంది అని గమనించిన మంత్రి తుమ్మల పట్టుబట్టి ఇక్కడ వ్యవసాయ కళాశాల ఏర్పా టుకు నాంది పలక డంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖచిత్రమే మారిపో యింది.

గత 35 సంవత్సరాలుగా ఇక్కడ విద్యనభ్యసించిన విద్యా ర్థులు ఎంతో ఉన్నత స్థాయిలకు వెళ్లారు ఐఏఎస్, ఐపీఎస్ ల నుండి రాజకీయ, ఆర్థికరంగాలలోనూ నిపుణులుగా కొలు వుతీరి ఉన్నారు. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్, వంటి జిల్లాలలోని వ్యవసాయ అధికారులలో ఇక్కడచదివిన విద్యార్థులు 85% ఉన్నా రంటే ఈ కళాశాల గొప్పతనం



ఏంటో అర్థం చేసుకోవచ్చు. 254 ఎకరాలలో వ్యవసాయ కళాశాల విస్తరించి ఉండటంతో విద్యార్థులకు వ్యవసాయ, ఉద్యానవన పంటలపై అవసరమైన అవగా హన కల్పించేం దుకు క్షేత్రస్థాయిలో పర్యటన చేయించడం కూడా కలిసివ స్తుంది.

**మరో ముందడుగు..**

నిరంతరం ఈ వ్యవసాయ కళాశాల అభివృద్ధిలో తన మార్కు చూపిస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నేడు మరో మారు బాలికల వసతిగృహానికి సుమారు రూ.5 కోట్లు, కళాశాల ఆవరణంలో రహదారుల నిర్మాణానికి రూ. 3 కోట్లు నిధులు కేటాయింపులు జరిపి శంకుస్థాపనలు చేయనున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కానీ తెలం గాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వంలో కానీ తుమ్మలకు అవ కాశం వచ్చిన ప్రతిసారి వ్యవసాయ కళాశాల అభివృద్ధిలో తమ ప్రత్యేకతను చాటుతూనే ఉన్నారు.



